**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10 .10.2017.**

# పరిశీలన నిమిత్తం అగ్రిగోల్డ్ ఖాతాదారుల వివరాల నమోదు కౌంటర్లు

అగ్రిగోల్డ్ సంస్థకు సంబంధించి హైకోర్టు ఆదేశాల మేరకు అగ్రిగోల్ట్ ఖాతాదారుల వివరాలను పొందుపర్చమనడం జరిగింది. దీనికి సంబంధించి సి.ఐ.డి. శాఖ వారు ఇప్పటికే ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించి ఖాతాదారుల వివరాలను అందులో నమోదు చేసుకోమని తెలియజేయడం జరిగింది. ఇప్పటి వరకు 9.9 లక్షల మంది ఖాతాదారులు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోగా అందులో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధికి సంబంధించి 17244 మంది ఉన్నారు.

వెబ్‌సైట్‌లో ఖాతాదారుల వివరాలు పూర్తిగా పొందుపర్చకపోవడంతో వాటిని పునఃపరిశీలించి సంబంధిత వివరాలు దృవీకరించిన మీదట హైకోర్టుకు తెలియపరచవలసి ఉంది. విజయవాడ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్ సమీపంలో ఉన్న కమాండ్ కంట్రోల్ నందు అక్టోబర్ 12, 2017 సంll నుండి వ్యక్తిగత దృవపత్రాల పరిశీలన నిర్వహించడం జరుగుతుంది.

ఖాతాదారుల దృవీకరణ పత్రాలు పరిశీలించేందుకు కమాండ్ కంట్రోల్ నందు 17 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కౌంటర్లు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతాయి. ఖాతాదారుల దృవీకరణ పత్రాలు పరిశీలించిన అనంతరం వాటిని **http://protectionofapdepositors.com** వెబ్‌సైట్‌లో పొందుపర్చడం జరుగుతుంది.

ఇప్పటికే వెబ్‌సైట్ నందు వివరాలు పొందుపర్చిన ఖాతాదారులు మరలా వారి పేరు లేదా ఫోన్ నంబర్ల నమోదు చేయడం ద్వారా వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయితే వెంటనే వారి పత్రాలకు సంబంధించిన పరిశీలన ఏ కేంద్రంలో, ఏ తేదీన జరుగుతుందో తెలుసుకోవచ్చు. అలాగే విజయవాడ కమాండ్ కంట్రోల్ నందు, విజయవాడ రూరల్ మరియు అర్బన్ తహిల్దారు కార్యాలయాలు మరియు అన్ని మండల పోలీస్‌స్టేషన్లలో ఆయా తేదీలు మరియు సమయాల్లో పరిశీలించే ఖాతాదారుల వివరాల పట్టిక ప్రదర్శించడం జరుగుతుంది.

ఇప్పటి వరకు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోనటువంటి ఖాతాదారులు పైన పేర్కొన్న వెబ్‌సైట్ నందు మీ పేరు లేదా మొబైల్ నంబర్లతో రిజిస్టర్ చేసుకుని మీ యొక్క దృవీకరణ పత్రాల వివరాలను నమోదు చేసుకుని, పరిశీలన తేదీ మరియు సమయం తెలుసుకోవాలని కోరుతున్నాము.

దృవీకరణకు వచ్చే ఖాతాదారులు పరిశీలన నిమిత్తం 1) సంస్థకు చెందిన ఒరిజినల్ బాండ్, 2) రసీదులు, 3) ఆధార్‌కార్డు, 4) బ్యాంక్ పాస్‌బుక్‌తో లేదా దృవీకరించబడిన అకౌంట్ స్టేట్‌మెంట్‌తో పాటు ఆయా పత్రాలకు సబంధించిన ఒక సెట్ జిరాక్స్ కాపీలతో తీసుకురావాలని తెలియజేస్తున్నాము.

-- xx --